

కవికొండల వెంకటరావు, బి.ఏ.,బి.ఎల్.

"గమ్‌షిడ్ పూర్" అనే ఒక పట్నం కొండలమీది పూటీలాగు ఒక ఎత్తైన దిబ్బమీద నిర్మింపబడ్డది. అది చూస్తే ఇంటర్నేషనల్ సెంటరు జినివా చూణాక్కాఅ లేదు. ఏమా అంటే జనివానుంచి కనవచ్చే చిత్రాల్లో ప్రతీవ్యక్తికి ఏదో ఒకరకం జాతి దిరీసు వుంటుంది. ఈ గమ్‌షిడ్ పూరులో అలాకాదు. వేషం తన శరీరానికి ఎలా అనుకూలంగా వుంటే అలా వేసుకోవడమే విధాయకం అన్నట్టు వేసేస్తారు. లావుపాటి మహాలంబోదరుడు గూడకట్టు కట్టు, ఆ గూడకట్టు దిగ జారిపోకుండా తన మొలకు అమిరే పటకా బజారులో ఎక్కడా లేకపోతే, ఆడాళ్లెట్టుకునే బ్రూచ్‌సూది అట్టే వాళ్లు పోకముడివేసికొనే ఆ ప్రాంతాన్ని తన మొలగుడ్డకు గ్రుచ్చుకుని, అది యింకా దిగజారిపోతుందేమోనని మొలకట్టుకు లగాంగా పంట్లాం తాళ్లలాంటివి బోరను, బుజాల్ని, వీపున కనబడేటట్టు ముందునుంచి వెనక్కు కరిపించుకుని,—అంతే—ఆలాగే—పయిమీద కండువాఅన్నా లేకుండా నడిచిపోతూ వుంటాడు. ఎంత అవకతవక అడ్డదిడ్డపు విదేశీ ఫాషన్ మిళావులన్నా మగాళ్లు వేస్తారుగాని పాపం ఆడవాళ్లు అదేంచేతనోగాని చీర జాకెట్టు ఇత్యాదుల్ని మానరు. కాని వాళ్లు మాటల్లోను, ఆటల్లోను, పాటల్లోను అంత పట్టశక్యంగాని ఘుందంజే వేశేరు, నేలమీదే బిలియర్డ్సు ఆడేస్తూవుంటారు ఆ గమ్‌షిడ్ పూరులో యువతీమణులు. చేతో ఫుట్‌బాల్ ముక్కుతో కారమ్సు ఆడేస్తారు. ఎంచేతా అంటే ఆ పట్నం యొక్క ముఖ్య లక్షణాల్లో ముఖ్యలక్షణం ఇది. ఏ ఆటన్నా సరే దానికో దేశకాలపాత్ర విధివిధానాలేమిటి ఏలాపడితే అలా ఆడవచ్చునని, ఏ వేషమన్నా సరే దానికో జాతినీతి హేతువాద విలాసదధియేమిటి, ఏలాపడితే ఆలా ఎందుకు వెయ్యకూడదు? అని.

"గమ్‌షిడ్ పూరు"కు అరమైలు ఆరు మైళ్లలో "నిమ్మనీడ తరంగం" అనే ఒక సముద్రతీర విశాలపురముంది. సిమ్లాకంటె చల్లగా వుండే ఆప్లు వృక్షాల్ని కొట్టివేసి, ఆ పట్నం అంతా నిమ్మచెట్లు పాతించి, మరింత చలవగావించి, ఆ నిమ్మచెట్ల మొదళ్లకు సముద్రపు కెరటాలు తగిలేటట్టు చేయడంవల్ల దాని కాపేరు వచ్చింది, అంటారు. "నిమ్మకు నీరోసినట్టు" అనే సామెత ఎక్కడవర్తిస్తుందీ అంటే, సముద్ర కెరటంకూడా అణగిమణగి ఆ చెట్ల మొదట నిశ్శబ్దంగా వుండి మనశ్శాంతి కలగజేస్తుంది అన్నమాటే. అలా ప్రకృతినన్నా నిశ్శబ్దం గావించి గలిశేరుగాని నిమ్మనీడ తరంగపు ప్రజలు తమ పట్నం ప్రక్కనుంచి పోతూవుండే రైళ్లరొద ఆపుకోలేకపోయినారు. అందులోకీ గమ్‌షిడ్‌పూరు, నిమ్మనీడ తరంగము, ఈ రెండువూళ్లూ మెయిన్ లైనుమీద వుండి, ఒకదానినుండి ఒకదానికి కోచెస్సు, షట్టుల్సు అడుగడుక్కీ నడుస్తూవుంటాయేమో మరీ అసహ్యపుధ్వని,

నిమ్మనీడ తరంగం అన్న నగరంలో రంగనాథం అనే ఒక గొప్ప టెన్నిసు ఆటగాడు వున్నాడు. అతణ్ణి గమ్‌షెడ్‌పూరులో ఆడవాళ్లంతా "స్వీట్ రంగనాథం" అనికూడా పిలుస్తారు. ఎంచేతా అంటే ఆ వూళ్లో ఆడవాళ్లకు టెన్నిసు అంటే బహూప్రీతి మహాప్రీతి. ఆపిలిచేటప్పుడు వాళ్ల హృదయాలకు వాళ్ల చేతుల్లోని జాటీగళ్లు హత్తుకొని మరీ పిలుస్తూవుంటారు. తలుచు చాలామంది ఇతగాణ్ణి పార్ట్నర్‌గా చేసుకొని పెద్ద పెద్ద తుదిగిన్నెలు కొట్టిన అవకాశా లుండడంచేత "స్వీట్ రంగనాథం" అనే పిలుపు మరీ పరిపాటి అయిపోయింది.

నిమ్మనీడ తరంగంలో అసలు టెన్నిస్‌కోర్టే లేదు. అక్కడందరూ మగవాళ్లు ఆ చెట్లనీడ పట్టున సాచుకూర్చుని అన్నిరకాల అల్లరి చిల్లర పొల్లు కబుర్లూ చెప్పుకుంటూవుంటారు. ఆడవాళ్లు అరుగులమీదా అక్కడా కూర్చుని అయిపోయిన అవుపోసనాలను గురించి, కాబోయే వాటినిగురించి, కొత్తగా వూళ్లోకి వచ్చిన సారెలను గురించి, రాబోయే సారెలనుగురించి, లొడలొడగా అనుకుంటూ వుంటారు.

మన రంగనాథం నిమ్మనీడ తరంగమువాడైనా ఈ కబుర్లూ కాలక్షేపాలు కాకుండా టెన్నిసు ఆట ఆతగాడికి ఏలా అబ్బిందీ అంటే అది సమస్య! దానికి చెప్పేది వేరే ఏమీలేదు. అతను అసలు గమ్‌షెడ్ పూరువాడు అయియుండి నిమ్మనీడతరంగాని కిల్లరికపు టల్లుడుగా వచ్చి భార్యాను పుట్టుకు ఇక్కడ తనకు ఇంట్లో పార్ట్నర్‌గా వుంచుకున్నవాడై మరిపక్కన అన్ని యితర వ్యవహారలకు గమ్‌షెడ్ పూరులో ఆడవాళ్లనే తనకు పార్ట్నర్లుగా చేసికొని కాలం బుచ్చుతూండేవాడు. అతనికి గమ్‌షెడ్‌పూర్‌లో ఒక ఫాన్సీ షాపువుంది. దానిలో తన కో స్త్రీరత్నం పార్ట్నర్. అతని ప్రతివాదనం మరేమీలేదు. వేరే వేరే ప్రతీదానికీ మిక్సెడ్, మిక్సెడ్ అని వివరించడ మెందుకు ప్రపంచమంతా మిక్సెడ్, రోజల్నీ మిక్సెడ్, దానికో పెద్ద ఆశ్చర్యం పోనవసరంలేదని అతని ప్రతిపాదనం.

రంగనాథం భార్యపేరు కురంగినయన. ఆవిడ నిమ్మనీడ తరంగంలో పుట్టి పెరిగిన ఆడ పిల్లల్లో అతి సుకుమారిన్నీ, మిక్కిలి సునిశితబుద్ధిగలదిన్నీ, భర్తనేమీ కొంచి ప్రశ్నించకుండా వెయ్యికళ్లా కాపాడుకుంటున్నానని ఆమె యిది.

రంగనాథం ఉదయం పదిగంటలకు మెయిలుకు ఇట్టే తన రాకెట్టుచ్చుకు భార్యతో చెప్పకుండా వెళ్లిపోయినాడు.

కాని ఆక్రితం రోజున వూరూరా పత్రికల్లోనూ కరపత్రాల మూలంగానూ ఫలానిరోజున ఫలాని ఫలాని వారికి సాయంకాలం మిక్సెడ్డు డబుల్సు అని బ్రహ్మాండంగా పంచి పెట్టివేశారు ఫలాని గమ్‌షెడ్ పూరులో ఫలానిచోటని, ఆ కరపత్రాలు ఊరూరా మూల మూలలకూ వెళ్లిపోయి, కురంగి నయన చేతిలో ఎగిరి పడటు ఒకటి వచ్చి పడింది. ఆవిడ చేతిలో అలాంటి కాగితం రావడం అదే మొదటిసారి. అసలే ఆవులిస్తే పేగులు లెక్కెట్టేమనిషి కాబట్టి మగడు అల్లా రాకెట్టుచ్చుకు వెళ్లిన వెంటనే తాను రైల్వేగైడు తీసి చూచి 12 గంటలకో మిక్సెడ్డు ట్రయిను మధ్యాహ్నం నిమ్మనీడ తరంగం నుంచి గమ్‌షెడ్డు పూరు పోయి వుండడం తెలుసుకుంది. వెంటనే తాను ఆమిక్సెడ్డు ట్రయినుకు టిక్కెట్టు కొనుక్కొని గమ్‌షెడ్డుపూరు సరిగా నాలుగ్గంటలకు సాయంత్రం వెళ్లింది.

అక్కడ కురంగి నయన ప్రేక్షకుల్లో కూర్చుని చూస్తూవుంది. పచ్చజండా ఒకటి తన భర్త తన భర్త పార్ట్



నర్ స్త్రీ ఆడుతూవున్న వైపు గాలి కొడుతూ వుంది.

రెండో వైపు ఏ జండా లేదు. చివర కంటూ చాలా బాగా ఆడి తన భర్త జట్టు నెగ్గడం హర్ష పులకిత నేత్రాల్తో కురంగి నయన చూచి తాను కూడా అందరితోపాటూ కరతాళ ధ్వనులు గావించింది.

రంగనాథం ఆట అయి ఓడిపోయిన ఎదర జట్టులోని మగవానితోను స్త్రీతోను కరస్పర్శ్యాలు చేసిన పిమ్మట ప్రేక్షకులకేసి రావడంలో కనుక్కొన్నాడు తన భార్య కురంగినయనను.

అప్పుడు దంపతు లిద్దరికీ ఇలా సంభాషణ జరిగింది.

రంగనాథం—నీ విక్కడకు ఎందుకు వచ్చావు?

కురంగినయన—మీ మిక్సెడ్డు డబుల్సు చూడ్డానికి.

రంగనాథం—ఏలా వచ్చావు?


కురంగినయన—12 గంటల మిక్సెడ్డు ట్రయనుమీద.

రంగనాథం—ఏలా వుందంటావు మా ఆట?

కురంగినయన—ఓ! ఫుల్ ఆఫ్ మిక్సెడ్ ఫీలింగ్సు!

రంగనాథం—[పెద్ద నవ్వు నవ్వి] You mean your feelings in Seeing (చూడ్డంలో నీ అనుభవమున్నూ), My feeling in playing? (ఆడ్డంలో నా అనుభవమున్నూనా) అన్నాడు.

ఇంతట్లోకి నిమ్మళించ తరంగానికి పోయే బండీకి సిగ్నల్ వాలింది.


భృంగామలకతైలము

మెదటికి, శరీరానికి చలువదన మిచ్చును.

1 ఔన్సు మాదిరి బుడ్డి 2½ అణాలు.

6 ఔన్సుల బుడ్డి 12 అణాలు.

నంజనగూడు పండ్లపొడి

I.D.L.61. మద్రాసు

300 కృత్రిమర కాలకి మోసపోకండి. సరాసరి వాకె ఆర్డరివ్వండి 8 అ. 6 ప్యాకెట్లు. తపాలా చార్జీ ఉచితము.

హోల్ ఏజెంట్లు: యునైటెడ్ కన్సరన్, బందరువీధి, మద్రాసు.

కాకినాడ, సూర్యరావుపేట, లక్ష్మీనారాయణకంపెనీ,

రాజమండ్రి, అరవరామస్వామి అండ్ సన్సు,

బందరు, ఆనందాఫార్మసీయందును దొరుకును.

# మన్మథ శాస్త్రము

ముఖ్యముగ అందఱు చదువవలసినది

ఇందు, స్త్రీ పురుషజాతులు, ఏయేజాతిస్త్రీ యేయే పురుషునికి తగినది, స్త్రీని పురుషు డెట్లు వశపఱచుకొనుట —యింకను ఎన్నో స్త్రీ పురుషులకు ముఖ్యముగ తెలియవలసిన విషయములు ఉన్నవి. వెల 8 అణాలు.

దిఓరియంటల్ బుక్కు డిపో,

మద్రాసు.


# చందాదారుల కో ప్రకటన

మా కార్యాలయానికి జాబు వ్రాయువారు తమ జాబులో ప్రతి దానియందును తమ తమ చందా నెంబరులను తప్పకుండా వ్రాసి పంపవలెను. విలాసము మాత్రము తెలిపిన చో చాలదు. "వినోదిని" సంచికపై చుట్టబడియున్న అట్టపైన వారి వారి చందా నెంబర్లు వేయబడి పంపబడును.